తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
ఆదివారం
09 నవంబర్ 2025
పేజీలు : 02



Follow :

# ఆకాశాన్నంటిన అభిమానం

**సీఎం రేవంత్ రెడ్డికి వినూత్న శుభాకాంక్షలు తెలిపిన మేడ్చల్ నియోజకవర్గానికి చెందిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పీసరి మహిపాల్ రెడ్డి**




**శామీర్‌పేట్ ( జనంసాక్షి) :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టినరోజు పురస్క రించుకొని పిసిసి ప్రధాన కార్యదర్శి పీసరి మహి పాల్ రెడ్డి శనివారం వినూత్నంగా శుభాకాంక్షలు తెలియజేశారు. కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలతో కలిసి రేవంత్ రెడ్డి చిత్రపటంతో కూడిన ఎయిర్ బెలూన్ ను అయన హిడెన్ కాస్టల్ ఎగరవేశారు. అనంతరం మాట్లాడిన పీసరి మహిపాల్ రెడ్డి.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పించిన ప్రజా సంక్షేమ కార్యక్రమాలు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోవాలని, ప్రతి తెలంగాణ బిడ్డకు కనిపించాలనే ఆలోచనతోనే ఎయిర్ బెలూన్ గ్రీటింగ్స్ కి పూనుకున్నట్లు ఆయన తెలిపారు. ఆరు గ్యారంటీల అమలు, తెలంగాణను విద్యారంగంలో మేటిగా నిలబెట్టేందుకు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్, డ్రగ్స్ రహిత తెలంగాణ, ముంపు లేని హైదరాబాద్ ను సాధించేందుకు లక్షలాది మంది ప్రజలు మురికి నీటితో ఇబ్బంది పడుతున్న మూసీ నది ప్రక్షాళన వంటి అద్భుతమైన కార్యక్రమాలతో దశాబ్ద కాలం పాటు తెలంగాణ ప్రజలు పడుతున్న ఇబ్బందులకు పరిష్కారం చూపుతూ తెలంగాణను నంబర్ వన్ స్టేట్ గా నిలబెట్టేందుకు చేస్తున్న వారి కృషికి కాంగ్రెస్ కార్యకర్తలుగా మేమంతా అండగా ఉంటా మని ఆయన తెలిపారు. రేపు జరగబోయే జూబ్లీ హిల్స్ ఎన్నికల్లోను ప్రజలంతా కాంగ్రెస్ వైపే ఉన్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం పట్ల అచంచలమైన విశ్వాసంతో జూబ్లీహిల్స్ ఏ మూల కు వెళ్లిన ప్రజలంతా జై కాంగ్రెస్ అంటున్నారని, తప్పనిసరిగా కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని పీసరి మహిపాల్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. కోట్లాదిమంది తెలంగాణ ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమిస్తున్న తమ అభిమాన నాయకుడు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయురా రోగ్యాలతో ఉండాలని, వారికి ఆ భగవంతుడి ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షిస్తూ.. వారి పుట్టిన రోజున వినూత్నంగా శుభాకాంక్షలు తెలిపినట్లు పీసరి మహిపాల్ రెడ్డి తెలిపారు.



# తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారులకు చేయూత

## లక్షా 20వేలు సాయం అందజేత

**యాలాల నవంబర్ 8 ( జనంసాక్షి ) :** యాలాల మండలం హాజీపూర్ గ్రామానికి చెందిన వారు బస్సు ప్రమాదంలో మృతిచెందిన చిన్నారుల తల్లిదండ్రులు బందేప్ప, లక్ష్మీ అనాథలుగా మారిన చిన్నారులు భవానీ, శివలీలను చేరదీసిన చేవెళ్ల మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, కందికొండ విగ్నేష్ గౌడ్. చేవెళ్ల న్యూస్ గ్రూప్లో పోస్ట్ చేసిన వెంటనే స్పందించి వారికి సహాయం అందించినందుకు గ్రూప్ తరపున కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల రెండవ తేదీ న చేవెళ్ల మిర్జాగూడ సమీపంలోని లారీ బస్సు ప్రమాదం చాలా బాధాకరమైనటువంటి విషయం, అందులో తల్లి తండ్రి చనిపోయి ఇద్దరు ఆడపిల్లలు ఒంటరిగా అవ్వడంతో మాకు తోచినంత సహాయం అందించామన్నారు.ఆ చిన్నారుల భవిష్యత్తు కోసం మీరంతా కూడా ముందుకు వచ్చి సహాయమందించి మానవత్వంతో వారిన చేరదీయాలని, భవిష్యత్తులో కూడా వీరిని ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు.సహాయం చేసిన వారిలో గొల్లపల్లి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ ఒక లక్ష రూపాయలు, గొల్లపల్లి కందికొండ విగ్నేష్ గౌడ్ రూ.20,000, ఒక క్వింటా బియ్యం, నిత్య అవసరానికి పప్పు దినుసులు అందించారు.ఈ కార్యక్రమంలోని ఊరెళ్ళా మాజీ సర్పంచ్ ఎండి.జంగిర్, మహేష్ గౌడ్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలి

## డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు



**హైదరాబాద్, నవంబర్ 8 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, టిటియుసి రాష్ట్ర అధ్యక్షులు మోతే శోభన్ రెడ్డితో కలిసి డిప్యూటీ మేయర్ క్యాంప్ కార్యాలయం వద్ద కాంగ్రెస్ నాయకులతో కలిసి ఘనంగా సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేసి సీఎం రేవంత్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ "రేవంత్ రెడ్డి ప్రజల నాయకుడు, తెలంగాణ అభివృద్ధికి కృషి చేస్తున్న దీక్షాదక్షుడు. ఆయన ఆరోగ్యం, ఆయుష్షు వర్ధిల్లాలని మనసారా కోరుకుంటున్నాం" అని అన్నారు. అలాగే జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌ని గెలిపించడం ద్వారా ఈ జన్మదినాన సీఎం రేవంత్ రెడ్డికి నిజమైన బహుమానం అందిద్దాం అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రవీణ్, నరసింహ, శ్రీకాంత్ గౌడ్, భీంజి, చంద్రమౌళి, నరసమ్మ, బాలకృష్ణ ముదిరాజ్, మల్లేష్, రాజ్ కిరణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# విచిత్ర అవతారం.. చూసినోళ్లంతా ఆగమాగం..!

## రావిర్యాల గ్రామంలో చిత్ర విచిత్రాలు



**రంగారెడ్డి (జనంసాక్షి) :** రంగారెడ్డి జిల్లా జిల్లేడు చౌదర్‌గూడ మండలం రావిర్యాల గ్రామంలో ఓ వ్యక్తి తన ఇంటి వద్ద లక్ష్మి నరసింహస్వామి దేవుడి కళ్యాణం నిర్వహించారు. ఆ కళ్యాణం చేయడానికి వచ్చిన యూట్యూబర్ శివ టీం నుండి ఒకరు ఇంట్లో నుండి బయటకు వస్తున్న క్రమంలో శిగం నిండుతూ నరసింహస్వామి అవతారంలో ఊగిపోయారు. అప్పటికే అక్కడో యువకుడి కడుపులో కుంకుమ నీళ్లను ప్యాకెట్‌లో కలిపి పెట్టి, నరసింహస్వామి అవతారంలో ఉన్న వ్యక్తి కాళ్లపై పడుకోబెడతారు. ఈ క్రమంలో హిరణ్యకషకుడి కడుపు చీల్చి రక్తాన్ని బయటికి పోతున్న దృశ్యాన్ని కుంకుమ నీళ్లతో బయటికి వదులుతారు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఓవైపు నేటి కంప్యూటర్ యుగంలో శాస్త్ర సాంకేతిక రంగంలో ఆకాశానికి నిచ్చెన వేస్తున్న తరుణంలో కూడా ఇలాంటి కల్పితాలు దృశ్యకావ్యంలా సాక్షాత్కరింపజేయడం గమనార్హం. ఇలాంటి చర్యలతో ప్రజలను మరింత మూఢనమ్మకాలవైపు పోనివ్వకూడదని హేతువాదులు, విద్యావంతులు, జనవిజ్ఞాన వేదిక సభ్యులు కోరుతున్నారు.





## తింసాన్ పల్లిలో సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



**పెద్దేముల్ నవంబర్ 08 (జనంసాక్షి):** పెద్దేముల్ మండల కేంద్రంలోని తింసాన్ పల్లి గ్రామంలో, కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు మొహమ్మద్ అనీఫ్, ఉపాధ్యక్షుడు పల్లె రవి. సీనియర్ నాయకులు గొల్ల.వెంకటయ్య,బుద్ధారం నగేష్, ఆధ్వర్యంలో శనివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు,ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, సీఎంకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా ముందుకు తీసుకు వెళ్తున్నాడని అన్నారు. రాష్ట్రంలో ఆరు గ్యారెంటీలతో పేదలకు చేరువైన నాయకుడు రేవంత్ రెడ్డి అని కొనియాడారు. అలాగే రాష్ట్రంలో ఆయన నాయకత్వం యువతకు ప్రేరణగా నిలుస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మొహమ్మద్ అలీ.గ్రామ యువనాయకులు గుడిసె. శ్రీనివాస్.మొల్లగాని వెంకటయ్య.సంజీవ్ ప్రేమ్ కుమార్.ఇందిరమ్మ కమిటీ మెంబెర్స్ పాల్గొన్నారు.

## ఉప్పల్ పరిధిలో కానిస్టేబుల్ ఆత్మహత్య కలకలం



**ఉప్పల్ నవంబర్ 08 (జనంసాక్షి):** ఉప్పల్ మల్లికార్జున నగర్ ప్రాంతంలో నివసిస్తూ, ఫిలింనగర్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న 2009 బ్యాచ్‌కు చెందిన శ్రీకాంత్(42) అనే కానిస్టేబుల్ అక్టోబర్ 23వ తేదీ నుండి విధులకు హాజరు కాకుండా, ఈరోజు తన ఇంట్లో ఆత్మహత్య చేసుకున్న శ్రీకాంత్ కేసు నమోదు చేసి ఆత్మహత్యకు గల కారణాల గురించి దర్యాప్తు చేస్తున్న పోలీసులు.

## టీచింగ్, నాన్ టీచింగ్ ఉద్యోగులకు వెంటనే జీతాలు చెల్లించాలి



**ఓయూ నవంబర్ 08 (జనంసాక్షి):** ఉస్మానియా యూనివర్సిటీలో పనిచేస్తున్న టీచింగ్, నాన్ టీచింగ్ ఉద్యోగులకు నవంబర్ 1వ తేదీన చెల్లించాల్సిన జీతాలు వారం రోజులు గడిచినా చెల్లించకపోవడంతో ఉద్యోగులు యూనివర్సిటీ పరిపా లన భవనం ముందు ఆందోళన చేపట్టారు. ఉద్యోగ సంఘాల నాయకులు మాట్లాడుతూ, ఈ విషయాన్ని నిన్న రిజిస్ట్రార్, ఫైనాన్స్ ఆఫీసర్ దృష్టికి తీసు కెళ్లినా ఎటువంటి స్పందన రాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.

## ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



**కాప్రా, నవంబర్ 8 (జనంసాక్షి)** : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మ దినం పురస్కరించుకొని నాగారంలో మేడ్చల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఈగ శ్వేత రాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నాగారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్ప శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నాగారం మున్సిపల్ పరిధి రాంపల్లి చౌరస్తాలో ఆదర్శ వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషనల్ సొసైటీ వృద్ధాప్య ఆశ్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి వృద్ధులకు అన్న దాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాగారం మున్సిపల్ టీజే ఎస్ పార్టీ అధ్యక్షుల చిట్యాల శ్రీనివాస్ రెడ్డి బాల్ రెడ్డి , గోవింద్ సింగ్ , మాది రెడ్డి రాజిరెడ్డి దిలీప్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కెసిఆర్ నగర్‌లో విషాదం



**రామంతాపూర్ నవంబర్ 08 (జనంసాక్షి):** రామంతాపూర్ కెసిఆర్ నగర్ లో విషాదం నెలకొంది. ట్రాక్టర్ కింద నిద్రించిన వ్యక్తి దుర్మరణం చెందాడు. శేఖర్ నిన్న రాత్రి బంధువుల ఫంక్షన్ వచ్చాడు. బార్లో మద్యం సేవించి ట్రాక్టర్ పక్కనే నిద్రించాడు. డ్రైవర్ ఇది గుర్తించకుండానే ట్రాక్టర్ను ముందుకు తీయడంతో చక్రాల కింద నలిగి చనిపోయాడు. ఉప్పల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు.

## ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



**మోమిన్ పేట నవంబర్ 8 (జనంసాక్షి):** మోమిన్ పేట మండల కేంద్రంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ ఒగ్గు మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వాటిని పకడబందిగా అమలు పరుస్తున్న రేవంత్ రెడ్డి నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో గడపాలని ఆయన అన్నారు ఈ సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వేమారెడ్డి మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి పులిగారి బాబు పీసీసీ సభ్యుడు పి బాబు అంగేరి సుధాకర్ రెడ్డి లక్ష్మారెడ్డి ఎండి హాజీ మండలంలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ సంఘం జిల్లా కమిటీ నియామకాలు



**నిజాంపేట్ నవంబర్ 8 (జనం సాక్షి):** తెలంగాణ రాష్ట్ర అంబేద్క ర్ సంఘం వ్యవస్థా పకులు, రాష్ట్ర అధ్యక్షులు దబిలి పురం రాములు ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అం బేద్కర్ సంగం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా నూతన కమిటీ నియామకాలు చేపట్టారు. కుతు బుల్లాపూర్ నియోజక వర్గం దుండిగల్ మున్సిపాలిటీ గండి మైసమ్మ చౌరస్తా వద్ద శనివారం నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు రాములు నూతన కమిటీ నియామక పత్రాలను కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ మేంకు మేడ్చల్ జిల్లా అంబేద్కర్ సంఘం అధ్యక్షుడిగా ఇందారపు ఎల్లయ్య, మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా బూడిద శ్రీనివాస్ ను, ఉపాధ్యక్షుడిగా ఇందారపు నవీన్, జిల్లా ప్రచార కార్యదర్శిలు గా బాచంపల్లి రవీందర్ గౌడ్ అందరు గౌడ్, నర్సవల్ల బిక్షపతి , జనగాం మల్లయ్య, కట్ట దాసు అలాగే మేడ్చల్ జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడిగా బోయిని కృష్ణ యాదవ్ లను, ఎంపిక చేసి వారికి నియామక పత్రాలను అందజేశారు.

## శంషాబాద్‌లో యువకుడు అదృశ్యం



**రాజేంద్రనగర్, నవంబర్ 8 (జనంసాక్షి):** శంషాబాద్ పీఎస్ పరిధిలో యువకుడు అదృశ్యమైన ఘటన చోటుచేసుకుంది. దుర్గాప్రసాద్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఫిర్యాదుదారుడి తమ్ముడు తల్లపల్లి ప్రవీణ్ కుమార్ (26), పెద్ద శాపూర్ గ్రామానికి చెందినవాడు, రశీద్‌గూడలో డెలివరీ బాయ్‌గా పనిచేస్తున్నాడు. నవంబర్ 5 ఉదయం 8 గంటల సమయంలో ఇంట్లో ఎవరికీ చెప్పకుండా వెళ్లి తిరి గి రాలేదు. మూడు నెలల క్రితం కూడా ఇలాగే వెళ్లి మూడు రోజు ల తరువాత తిరిగి వచ్చాడు. అదృశ్యుడి వ్యక్తి ఎత్తు 6 అడుగులు, తెలుపు వర్ణం, నలుపు రంగు గాల్ టీషర్ట్, నీలి ప్యాంటు ధరించి ఉన్నాడు. తెలుగు, హిందీ భాషలు మాట్లాడ గలడు. బంధువులు చుట్టుపక్కల ఇళ్లలో ఎంత వెతికినా ఆచూకీ లభ్యం కాలేదు, బాధితుల ఫిర్యాదు మేరకు శంషాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



**కాప్రా, నవంబర్ 8 (జనంసాక్షి) :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా జిహెచ్ఎంసి స్టాండింగ్ కౌన్సిల్ సభ్యురాలు చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ శనివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి పూలగుచ్చం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## సీఎం జన్మదినం సందర్భంగా యువనేత విశ్వనాథ్ రక్తదానం



**తాండూరు నవంబర్ 8 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించు కొని తాండూరు పట్ట ణం ఎన్టీఆర్ కాలనీ ఏడో వార్డులో నివాసం ఉంటున్న కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు విశ్వనాథ్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదా నం చేసి ముఖ్యమంత్రి పై ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు .ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ యువనేత విశ్వనాథ్ మాట్లాడుతూ జన హృదయ నేత ప్రజానాయకుడు నవతరం నాయకుడు ఆపదలో ఆదు కునే ఆపద్బాంధవుడు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎను ముల రేవంత్ రెడ్డికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## అనాధ పిల్లల మధ్య జన్మదినోత్సవాలు జరుపుకోవడం చాలా సంతోషకరం

### మార్కెట్ కమిటీ చైర్మన్ వై మహేందర్ రెడ్డి



**మోమిన్ పేట నవంబర్ 8 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి జన్మదినోత్సవ వేడుకలు అనాధ పిల్లల మధ్య జరుపుకోవడం సంతోషకరమైన విషయమని మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వై మహేందర్ రెడ్డి పేర్కొన్నారు శనివారం మండల కేంద్రంలోని అనాధ ఆశ్రమంలో విద్యార్థుల మధ్య జన్మదినోత్సవ వేడుకలు కేక్ కట్ చేసి వారితో పాటు భోజనాలు చేయడం చాలా సంతోషకరమైన విషయమని రాజకీయాల కతీతంగా ప్రతి ఒక్కరూ అనాధ పిల్లలను ఆదుకునే ప్రయత్నం చేయాలని ఆయన సూచించారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అనాధపిల్లలు విద్యార్థులు అంటే చాలా ప్రేమ అని అంతువల్లేని అనాధ విద్యార్థుల మధ్య జన్మదినోత్సవ వేడుకలు నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మన్నే శంకర్ యాదవ్ మండల పార్టీ పార్కింగ్ ప్రెసిడెంట్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కోసిగి సురేందర్ డిసిసి ప్రధాన కార్యదర్శి మానయ్య మాజీ సర్పంచులు మోతిలాల్ నర్సింలు గిరి సింగ్ చౌహాన్ మాజీ ఎంపిటిసి భాస్కర్ టేకులపల్లి మల్లారెడ్డి మైనార్టీ నాయకులు హాజీ మహంతి స్వామి ఎస్సీ సెల్ అధ్యక్షులు రాజు బీసీ సెల్ అధ్యక్షులు ఈడికి శ్రీనివాస్ గౌడ్ కావలి శ్రీనివాస్ మండలంలోని మాజీ ప్రజాప్రతిని ధులు కాంగ్రెస్ పార్టీ అభిమానులు నాయకులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికులకు నూతన దుస్తుల పంపిణీ చేసిన మాజీ ఎంపీపీ చంద్ర శేఖర్ యాదవ్

**శామీర్ పేట (జనంసాక్షి):** మున్సిపల్ కార్మికులకు ఎంపీపీల ఫోరం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో నూతన దుస్తులను పంపిణీ చేశారు. శామీర్ పేట మండలం తూంకుంట మున్సిపల్ కార్మికులకు శనివారం చంద్రశేఖర్ యాదవ్ నూతన దుస్తులను అందజేశారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ యాదవ్ మాట్లాడుతూ కార్మికుల సేవలు ఎనలేనివని, ప్రతినిత్యం మున్సిపల్ పరిధిలోని వార్డుల్లో శుభ్రం చేస్తూ ప్రజలకు సేవలు అందిస్తున్నారని కొని యాడారు. వారి సేవలను గుర్తిస్తూ వారికి నూతన దుస్తులు అందజేస్తున్నట్లు చెప్పారు. దాదాపు 80 మంది కార్మికులతో పాటు మున్సిపల్ కార్యాలయం సిబ్బందికి నూతన దుస్తులు అందజేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమం లో వినోద్ జైన్, టి ఆర్ రవీందర్ గౌడ్, పరమేష్ యాదవ్, మాజీ కౌన్సిలర్ రాజు యాదవ్ పాల్గొన్నారు.

